క్లుప్తంగా

ఎంపీ కావ్యను కలిసిన విశ్రాంత ఉద్యోగులు



తొర్రూరు: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన కడియం కావ్యను తొర్రూరు మండలానికి చెందిన విశ్రాంతి ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇట్టె సోమారెడ్డి, సంఘం నాయకులు యాకుబ్, విజయ్‌కుమార్, కోటయ్య, రాజలింగం, వీరభద్రం, సత్యారెడ్డి, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కావ్యను కలిసిన నాయకులు

మరిపెడ రూరల్: వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీగా విజయం సాధించిన కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం వరంగల్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అఫ్జల్, తొట్టి శ్రీను, గుగులోతు సూరనాయక్, గుగులోతు రాజునాయక్ ఉన్నారు.

రైల్వే అధికారులకు వినతి

డోర్నకల్: డోర్నకల్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఇద్దరు అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్లకు గురువారం స్థానిక నాయకులు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఏడీఆర్‌ఎంలు గోపాల్‌నాయక్, సుబ్రహ్మణ్యం ప్రత్యేక రైలులో ఖమ్మం నుంచి డోర్నకల్ రైల్వే స్టేషన్‌లోని ఒకటో నంబర్‌కు చేరుకుని సుమారు 40 నిమిషాలపాటు రైల్వే జంక్షన్ పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్, వ్యాపారులు మహేందర్‌కుమార్‌జైన్, పదమ్‌కుమార్ జైన్, ఖాదర్ తదితరులు రైల్వే అధికారులను కలిసి వినతిపత్రాలు అందించారు.

108 అంబులెన్స్ తనిఖీ

కురవి: మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల్లో వైద్యపరికరాలను, వాటి పనితీరును పరిశీలించారు. అంబులెన్స్‌లోని రికార్డులను మందులను పరిశీలించి వాహనాలను తరచుగా మెయింటనెన్స్ చేయించుకోవాలని సూచించారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు. ప్రమాద బాధితులు, అనారోగ్య పీడితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో పైలట్ జక్కుల వీరన్న, దాసరి వెంకన్న పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ: మరిపెడలోని ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి కల్పన ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఇంటర్, డిగ్రీ, పీజీ, బీఎడ్, ఐటీఐ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పచ్చిరొట్ట విత్తనాలను అందించాలి

నర్సింహులపేట: రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందించాలని ఏఐకేఎంఎస్ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నకిలీ విత్తనాలు, ఎరువుల కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విత్తనాలను సబ్సిడీలో అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిర్ర యాకన్న, గొడిశాల మనోజ్, యాకసాయిలు, సర్వన్, కొమురయ్య, పెంటయ్య, ఐలయ్య, సాయన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన వేముల సత్తిరెడ్డి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం బాధిత కుటుంబ సభ్యులైన వేముల శ్రీనివాస్‌రెడ్డి, శకుంతల, భారతి, రమ, యాకుబ్‌రెడ్డిలను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం సత్తిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, నాగరాజు, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, వేం రామచంద్రారెడ్డి, సుధీర్, వేం యాకుబ్‌రెడ్డి, సట్ల నర్సయ్య, జగన్మోహన్‌రెడ్డి, పోలెపల్లి వెంకట్‌రెడ్డి, సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

● 'బడిబాట'లో ఉపాధ్యాయులు



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి హైస్కూల్‌లో బడిబాట



డోర్నకల్‌లో బడిబాట ర్యాలీ..



దంతాలపల్లి: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



గార్ల: గోపాలపురంలో..



కేసముద్రం: ఇనుగుర్తి జెడ్పీహైస్కూల్‌లో..

మహబూబాబాద్ రూరల్: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.రమేష్ బాబు అన్నారు పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట నిర్వహించారు. విద్యార్థుల కోసం పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల గురించి స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో కరపత్రాలను ముద్రించారు. హెచ్‌ఎం ఎస్.రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, డీజీ క్లాసుల ద్వారా విద్యాబోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహెన్ బీ, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, తిరుపతి, సతీష్ కుమార్, శ్రీనివాస్, మల్లారెడ్డి, ఝాన్సీ పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌తోపాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. డోర్నకల్ జెడ్పీ హెచ్‌ఎస్, ఎంపీపీఎస్, జీపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింహారావు, వెంకట్రావు, ఉపాధ్యాయులు, మెప్మా ప్రతినిధులు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు. తెల్లబండతండాలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం వీరస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

గార్ల: బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ బడిఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఎంఈఓ బి.ఫూల్‌చంద్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయలచే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శివ, రామచంద్రు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లోని, ఆయా గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈమేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వం అందించే సౌకర్యాలపై ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధిస్తారని హెచ్‌ఎం వేణుమాధవరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో గల జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం నిర్వహించిన బడిబాట ప్రారంభ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ప్రైవేట్ పాఠశాలలకు పోకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం దివాకర్‌రాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేయాలని వినతి

మహబూబాబాద్/నెహ్రూసెంటర్: మానుకోట మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రమేష్ మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న భూముల్లో గృహ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని వాటిని వెంటనే అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీను, రాములు, బాలాజీ, బావ్ సింగ్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందలేదని నిరసన

కేసముద్రం: కులం, ఆదాయం సర్టిఫికెట్లను అందించకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలుగ్రామాలకు చెందిన ప్రజలు నిరసన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గత నెల 25న పలుగ్రామాలకు చెందిన వారు కులం, ఆదాయం సర్టిఫికెట్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈమేరకు నేటికి వారి సర్టిఫికెట్లు అందలేదన్నారు. పైగా బెస్ట్ అవైలబుల్ స్కీం గడువు ముగుస్తుండటంతో, ఆందోళనకు గురైన ఆయా గ్రామాల ప్రజలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. డీటీ రాములు విషయం తెలుసుకుని ఆన్‌లైన్ ద్వారా వారికి సర్టిఫికెట్‌లను జారీ చేయడంతో శాంతించారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నెహ్రూసెంటర్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ పీహెచ్‌సీ పరిధిలో గల అంబేడ్కర్‌నగర్, గుమ్మూనూరు, ఇంద్రానగర్, కృష్ణకాలనీ, బెస్త బజార్ సబ్‌సెంటర్లలో సీజనల్ వ్యాధులపై గురువారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మొదడువాపు వంటి వ్యాధులు దోమకాటు వలన వ్యాపిస్తాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీఎంఓలు రమ్యలత, కిరణ్మయి, నర్మద, ఎంఎల్‌హెచ్‌పీలు దీపిక, నితిన్, సిస్టర్లు, ఆశకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

క్రైం కార్నర్..

కారు, బైక్ ఢీ ఒకరికి తీవ్రగాయాలు

మరిపెడ: బైక్‌ను కారు ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మరిపెడలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మున్సిపాలిటీకి చెందిన గంధసిరి ఉప్పలయ్య ద్విచక్రవాహనంపై జాతీయ రహదారి సమీపంలోని శివాలయం వద్ద రోడ్డు దాటుతుండగా మహబూబాబాద్ నుంచి సూర్యాపేట వైపునకు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గుండెపోటుతో కూలి మృతి

డోర్నకల్: మండలంలోని గుర్రాలకుంటకు చెందిన వ్యవసాయ కూలి నూనావత్ శ్రీను(49) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం రాత్రి భోజనం చేసి పడుకున్న శ్రీను అర్ధరాత్రి అకస్మాత్తుగా గుండెపోటుకు గురై చనిపోయాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారుడు ఉండగా కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన నున్నా రమణ మృతుడి కుటుంబానికి రూ.6వేల ఆర్థికసాయం అందజేశారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

నెహ్రూసెంటర్: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల.. మహబూబాబాద్ జిల్లాలోని మండల కేంద్రానికి చెందిన పాట్టబత్తిని శంకర్ (35) కొంతకాలంగా జిల్లా కేంద్రంలో ఉంటున్నాడు. ఈక్రమంలో గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురం కాలనీలో ప్రమాదవశాత్తు కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు.

విద్యుత్ షాక్‌తో గాయాలు

కొత్తగూడ: ప్రమాదవశాత్తు ప్రైవేట్ హెల్పర్‌కు విద్యుత్‌షాక్‌తో గాయాలైన సంఘటన మండలంలోని ఎదుళ్లపల్లిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓటాయి గ్రామానికి చెందిన ప్రైవేట్ విద్యుత్ హెల్పర్ రాపాక రవి ఎదుళ్లపల్లి గ్రామంలోని కారోజు రమేష్ పొలానికి విద్యుత్ సరఫరా అయ్యే ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయడానికి వెళ్లాడు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా, మరమ్మత్తులు చేసేందుకు ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న రవిని వరంగల్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధం

మరిపెడ రూరల్: ఉరుము, మెరుపులతో కురిసిన వర్షంతోపాటు పడిన పిడుగుపాటుకు నాలుగు ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. సుమారు రూ.40వేల ఆస్తినష్టం వాటిల్లింది. ఈ సంఘటన మండలంలోని వెంకంపాడు గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. వెంకంపాడు గ్రామానికి చెందిన రైతు బుర్ర రమేష్ తనకున్న నాలుగు ఎకరాల వరి పొలంలో ద్వారా వచ్చిన 200 గడ్డి మోపులను ఇంటి వద్ద వాముగా పేర్చుకున్నాడు. ఈక్రమంలో బుధవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి గడ్డి వాముపై పిడుగు పడింది. దీంతో గడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు విలపించాడు.

గ్రీన్ చాంపియన్ అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

పెద్దవంగర: నలుగురికి అన్నం పెట్టే రైతన్న సరైన యాజమాన్య చర్యలు చేపట్టినప్పటికీ కాలం కలసిరాక నాణ్యమైన దిగుబడులు పొందలేక అప్పుల పాలై పోతున్నారు. వారి కష్టాలను చూసి చలించిపోయి రైతులకు ఎన్నో లాభసాటి కార్యక్రమాలు అనతి కాలంలోనే చేసి రైతుల అండగా నిలిచినందుకు గాను పెద్దవంగర మండల వాసికి అరుదైన గౌరవం దక్కింది. సిరి స్వచ్ఛంద సంస్థ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఏదునూరి శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఇటీవల హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కేంద్ర కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బుద్ధప్రకాష్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మకమైన 2023 రాష్ట్రస్థాయి గ్రీన్ చాంపియన్ అవార్డును రాష్ట్ర అటవీ శాస్త్ర సాంకేతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు.

పంటరుణాలను మాఫీ చేయాలి

దంతాలపల్లి: రైతులకు బ్యాంకుల ద్వారా ఇచ్చిన పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. అనంతరం ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న, అధ్యక్షుడు ఊడుగుల రాములు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసి రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకన్న, లింగన్న, నాగన్న, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వాహనాల సామగ్రి వేలం



వేలంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తదితరులు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న అపరిచిత, గుర్తుతెలియని వాహనాలు, పోలీస్ వాహనాలకు చెందిన టైర్లు, బ్యాటరీలు, విడిసామగ్రిని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో గురువారం వేలం నిర్వహించారు. సుమారు 50మందికిపైగా వేలంలో పాల్గొనగా మొత్తం స్క్రాప్ రూ.90,500కు వేలం వేసి వచ్చిన మొత్తం సొమ్మును జిల్లా ట్రెజరీలో డీడీ ద్వారా జమ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సీఐ సత్యనారాయణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ బాలాజీవరప్రసాద్, ఎంటీఓ సోములునాయక్ పాల్గొన్నారు.

బలరాంనాయక్ జన్మదిన వేడుకలు



గార్ల: కేక్‌కట్ చేస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: ముత్యాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్/గూడూరు/గార్ల/డోర్నకల్/కొత్తగూడ/కేసముద్రం/నెల్లికుదురు: మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు వంద కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నాడు. కార్యక్రమంలో నాయకులు గుగులోతు వెంకట్ నాయక్, హరుణ్, వేణుగోపాల్, కామేశ్వరరావు, నారాయణమూర్తి, అంజయ్య, వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, చిట్టి వెంకన్న, శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, వెంకట్‌రెడ్డి, రామారావు, కృష్ణగౌడ్, మున్సిపల్ చైర్మన్ వీరన్న, సుమేర్‌చంద్‌జైన్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'రైతుబంధు' వర్తింపజేయాలి

డోర్నకల్: భూములు కొనుగోలు చేసుకుని భూహక్కులు బదిలీ కాని రైతులకు రైతుబంధు వర్తింపజేయాలని రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు అంకతి నాగేశ్వర్‌రావు కోరారు. మండలంలోని అమ్మపాలెం గ్రామంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భూములు కొనుగోలు చేసుకున్న రైతులకు రైతుబంధు వర్తింపజేయాలని కోరారు. సమావేశంలో సారంగపాణి, నాగరాజు, అనిల్, శ్రీను, నర్సయ్య, బాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని కొత్త బజారులో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ నవ్యశ్రీ గురువారం తెలిపారు. వెంకటేశ్వరబజారు, నెహ్రూసెంటర్, డాక్టర్స్ బజారు, మార్కెట్ ఏరియా, కంకరబోర్డు, బీఎస్‌ఎన్‌ఎల్ బిల్డింగ్ ఏరియాలో విద్యుత్ తీగలకు చెట్లు తాకుతున్నందున చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

నర్సింహులపేట: ఫర్టిలైజర్ షాపుల్లో విత్తనాలను అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని సీనియర్ ఏఈఓ రామకృష్ణ అన్నారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు.

పనులు వేగంగా చేయాలి

దంతాలపల్లి: పాఠశాలలలో ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ వివేక్ రామ్ అన్నారు. మండలంలోని బీరిశెట్టిగూడెం, వాల్యతండా, ఆగపేట్ పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు.

జెండా గద్దె ధ్వంసం

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా గద్దె ధ్వంసమైన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గద్దె రాత్రి సమయంలో ధ్వంసం కాగా, కాంగ్రెస్ నాయకులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వాహనం జెండా గద్దెను ఢీకొట్టినట్లు నాయకులు భావిస్తున్నారు.

బావిలో పడిన ట్రాక్టర్.. తప్పిన ప్రమాదం



కేసముద్రం: పంటభూమిలో ట్రాక్టర్ ఇంజన్‌తో దుక్కిదున్నుతుండగా ప్రమాదవశాత్తు ముందుచక్రం విరిగడంతో, అదుపుతప్పి అక్కడే ఉన్న వ్యవసాయ బావిలో ట్రాక్టర్ పడిన సంఘటన మండలంలోని ధర్మారంతండాజీపీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన రమేష్ అనే వ్యక్తి పంటభూమిలో ట్రాక్టర్‌లో దుక్కిదున్నుతున్న క్రమంలో, ట్రాక్టర్ ముందు చక్రం ఒక్కసారిగా విరిగింది. దీంతో అదుపుతప్పిన ట్రాక్టర్ అక్కడే ఉన్న వ్యవసాయబావిలో పడింది. అప్పటికే అప్రమత్తమైన డ్రైవర్ రమేష్ బావిలోని ఒడ్డుకు దూకడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. కాగా అతడికి స్వల్పగాయాలయ్యాయి. అనంతరం బావిలో పడిన ట్రాక్టర్‌ను బయటకు తీశారు.